




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 29 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 9


-సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 2 వరకు

-స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో ఘనంగా ఏర్పాట్లు

-ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహణ



# సిద్దిపేటలో చాగంటి ప్రవచనాలు

సిద్దిపేట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ ప్రతినిధిః ప్రఖ్యాత ఆధ్యాత్మిక ప్రవచనకర్తగా పేరున్న చాగంటి కోటేశ్వర్‌రావు సిద్దిపేటలో మూడు రోజుల పాటు ప్రవచనాలను చెప్పనున్నారు. ఇప్పటి వరకు ఎంతోమంది చాగంటి కోటేశ్వర్‌రావు అద్భుత ప్రవచనాలను వివిధ మాధ్యమాల ద్వారా చూడడం, వినడం తప్పితే ప్రత్యక్షంగా విన్న సందర్భాలు అత్యల్పం. అలాంటి గొప్ప ప్రవచనకర్త ప్రవచనాలను సిద్దిపేట జనం నేరుగా వినే అవకాశం మూడు రోజుల పాటు దక్కనుంది. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక ఆహ్వానం మేరకు చాగంటి కోటేశ్వర్‌రావు మూడు రోజలు పాటు సిద్దిపేటలో ప్రవచనాలను చెప్పేందుకు రానున్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోర్ 1, 2 తేదీలలో స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో తన ప్రవచనాలను చెప్పనున్నారు. పురాణ ఇతిహాసాలు, వేదాల సారంతోపాటు మానవీయ విలువలపై ప్రవచనాలను చేయనున్నారు. స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో ఇప్పటికే ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా చాగంటి ప్రవచనాలకు విశేషమైన ఆదరణ ఉన్నందున పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ఎవ్వరికీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

**-ఏర్పాట్లు పరిశీలన...** ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చాగంటి ప్రవచనాలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను తెలిపేందుకు ఉత్సవ సమితి ప్రతినిధులు స్థానిక సభాస్థలిలో వివరాలను వెల్లడించారు. చాగంటి

మిగతా 2లో..





## గణపతి బప్పా మోరియా...



9 లో

# అన్ని రంగాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

### ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ క్యాంప్‌ల ద్వారా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు సహకారంతో దుబ్బాక నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఉచిత వైద్య వైద్య శిభిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. చాలీచాలని వేతనాలతో ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ క్యాంప్ ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఏకం చేసి ఆరోగ్య పరీక్షలు చేసుకునే విధంగా ప్రోత్సహించడం హర్షించదగ్గ



విషయమన్నారు. నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తనవంతు సహకారంగా రూ. 5 లక్షల హెల్త్ కార్డులను అందజేస్తామన్నారు. ఏదైనా అనారోగ్యం తలెత్తితే

మిగతా 2లో..

## వనదుర్గమ్మకు పల్లకి సేవ



పాపన్నపేట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా దేవి క్షేత్రం దుర్గమ్మ నామస్మరణలతో మారుమోగింది. గురువారం పౌర్ణమి పురస్కరించుకొని సాయంత్రం పూట దేవస్థానం ఛైర్మన్ సాతెల్లి బాలాగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పల్లకి సేవను ప్రారంభించారు. అనంతరం రాజగోపురం నుండి పల్లకి సేవ శివాలయం ముందు భాగం నుండి ఊరేగింపుగా కొనసాగింది. ఈ పల్లకి సేవలో ఆలయ ధర్మకర్తలు మోహన్‌రావు, పెంటయ్య, వెంకటేశం, మణెమ్మ, మనోహర్, శ్రీనివాస్‌రావు, యాద గౌడ్, నాగభూషణం, సాయిలు, సిద్ధిరాములు, బాగారెడ్డి, చక్రపాణి, రఘువీర్, ఎక్స్ అఫీషియో సభ్యులు శంకర్‌శర్మ, ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, సూర్య శ్రీనివాస్, సాయిబాబా, రవి కుమార్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మొదటి పేజీ తరువాయి..

కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేలా హెల్త్ కార్డు దోహదపడుతుందన్నారు. నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌లను పాఠశాలల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఎంపిటిసిలు లక్ష్మి మల్లయ్య, నర్సింలు, ట్రస్మా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సోమేశ్వర్‌రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కుంట రాజు, సత్తు మహిపాల్‌రెడ్డి, రమేష్, చార్వాక కుమార్, శంకర్, రవిందర్‌తోపాటు దుబ్బా నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతోపాటు మిరుదొడ్డి మండల ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో చాగంటి ప్రవచనాలు

మొదటి పేజీ తరువాయి..

రాకకోసం సిద్దిపేట ఎదురుచూస్తోందని, రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ప్రత్యేక ఆహ్వానం మేరకు ఇక్కడికి వస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు నందిని శ్రీనివాస్, రావిచెట్టు హనుమాన్ దేవాలయ అర్చకులు వైద్య కృష్ణమాచార్యులు తెలిపారు. మూడు రోజుల పాటు సాయంత్రం 5:30 గంటల నుండి 8:30 గంటల వరకు మానవీయ విలువలు అనే అంశంపై ప్రవచనం ఉంటుందన్నారు. చాగంటికి డిసెంబర్ 2025 వరకు బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ సిద్దిపేట ప్రజలపై మక్కువతో మంత్రి హరీష్‌రావు కోరిక మేరకు ఇక్కడికి వస్తున్నారన్నారు. ఎలాంటి రుసుమును ఆశించకుండా జ్ఞానసంపదను మానవ సమాజానికి పంచుతూ ఎంతోమంది జీవన శైలిలో నడవడికలో మార్పు ఆయన ప్రవచనాలు వినడం ద్వారా జరుగుతూ వస్తుందన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న సిద్దిపేటలో సేవాతత్వం కలిగిన ప్రజలు కూడా ఉండడంతో ఇక్కడి ప్రజలకు అనుగుణంగా మానవీయ విలువలు అనే అంశాన్ని, భారత, రామాయణ భాగవతాల్లోని సందర్భోచిత అంశాలు, విలువలకు సంబంధించిన ప్రవచనాలు చేయనున్నారన్నారు. సాయంత్రం 5 గంటల నుండే వేదికపై సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందన్నారు. చాగంటి ప్రవచనాలను వినేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారన్న సమాచారం ఉండడంతో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తుల కోసం మంచినీటి వసతి, వైద్య చికిత్స కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్, ఫైర్‌ఇంజన్‌తోపాటు పోలీసుల బందోబస్తు ఉంటుందన్నారు. చాగంటి ప్రవచనాలను వినేందుకు చూసేందుకు అద్భుతమైన సౌండ్ సిస్టమ్‌ను, ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే చాగంటి ప్రవచనాలకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు, సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేతతోపాటు ప్రముఖులకు స్వయంగా కలిసి ఆహ్వానపత్రికలు అందజేశామన్నారు.

**–భక్తులకు అల్పాహారం, ప్రసాదం పంపిణీ**

చాగంటి ప్రవచనాలను ఎంతో శ్రద్ధతో వినేందుకు వచ్చిన వారికి ప్రవచనాల అనంతరం ప్రసాదం, ప్రత్యేక అల్పాహారాన్ని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. సభాస్థలికి వచ్చేటప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని, ప్రవచనాల అనంతరం భక్తులంతా ఒకేసారి వెళ్తే ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో పలుచోట్ల ద్వారాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూచిపూడి, భరతనాట్యం వంటి కార్యక్రమాలను చాగంటి ప్రవచనాల కంటే ముందు గంట పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా తాము కూడా తమవంతు ప్రయత్నంగా ప్లాస్టిక్ రహితంగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రసాదం, అల్పాహారం సమయంలోనూ ఎలాంటి పేపర్ ప్లేట్లు వాడకుండా స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాస్‌ల ద్వారానే అల్పాహారం భక్తులకు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు జిల్లా శ్రీనివాస్, అనిల్ శ్రీను, మధుసూదన్, గంప శ్రీనివాస్, కూర శ్రీనివాస్, శరబయ్య, బచ్చు రమేష్, కాశీనాథ్, పోశెట్టి శ్రీకాంత్, జిల్లా ఉదయ్, చింత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం మరో ఏడాది పెంపు

### ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులుగా శ్రీహరి యాదవ్



సిద్దిపేట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్ష పదవీ కాలం గత సంవత్సరం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం సెప్టెంబర్ 27తో ముగియగా నేటి నుండి మరో సంవత్సరం పాటు ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ అధ్యక్షులుగా పోచబోయిన శ్రీహరి యాదవ్ పదవీకాలం మరో సంవత్సరం పొడిగిస్తూ పశు సంవర్ధక శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆధార్ సిన్హా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. పోచబోయిన శ్రీహరి యాదవ్ గత 30 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రంలో విద్యార్థి నాయకుడిగా, విప్లవ, రైతు, దళిత బహుజన, తెలంగాణ పోరాటం వంటి ప్రజా ఉద్యమాల్లో పని చేశారు. ప్రస్తుతం అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2016లో జరిగిన సహకార సంఘం ప్రత్యక్ష ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో అధిక ఓట్లు సాధించి వైస్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై 2019 వరకు కొనసాగారు. నాటి అధ్యక్షులు బాపుమల్‌శెట్టి కురుమ అనర్హత వల్ల పదవీ కోల్పోవడంతో పోచబోయిన శ్రీహరి యాదవ్ అధ్యక్షులుగా నియమించబడ్డారు. నాటి నుండి వరుసగా ఐదుసార్లు సంఘం కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ మంత్రి హరీష్‌రావుకు అత్యంత నమ్మకమైన అనుచరుడిగా ఉండడంతో మంత్రి ప్రత్యేక చొరవతో ఈ ఆదేశాలు ఇప్పించారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన పోచబోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ నామీద విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన మంత్రి హరీష్‌రావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తన అంకితభావం, త్యాగనిరతితో కూడిన పని విధానం ద్వారా జాతి సంక్షేమానికి, పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.

## తీగుల్‌లో నిమజ్జనం జాతర

### మహిళల కోలాటం, బొమ్మల ఆటల ధూంధాం

### ఒగ్గు కళాకారుల హల్‌చల్... ఆకట్టుకున్న కోయ నృత్యాలు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః మహిళల కోలాటాలు, బొమ్మ వేషాల చిందులు... ఒగ్గు కళాకారుల ధూంధాం... డప్పు కళా కారుల ఆటపాటలు... కోయజాతి వేషాలతో ఆటలు.. యువకుల నృత్యాల నడుమ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా సాగింది. గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24 ఏళ్లుగా వినాయక నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం నిమజ్జనం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు తమ ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. డిజే పాటలతో మహిళల కోలాటం మారుమోగింది. వివిధ రకాల కళాకారులంతా ఒకేచోట ఉండడంతో ప్రజలంతా వారితో ఫోటోలు దిగి సంబురపడ్డారు. హనుమాన్ యూత్ యువకులు నృత్యాలతో ధూంధాం నిర్వహించారు. అంబేద్కర్ యూత్, రెడ్డి సంఘం ఇతర యూత్ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమా లు జోరుగా సాగాయి. ఫ్రెండ్స్ యూత్ గణనాథుడి వద్ద యూత్ అధ్యక్షులు రంగ వెంకట్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ యూత్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## వాసవి నగర్ వినాయకుడి నిమజ్జనానికి సర్వం సిద్ధం



గజ్వేల్, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః గజ్వేల్ పట్టణం 13వ వార్డు వాసవి నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు స్థానిక కౌన్సిలర్ సహనాజ్ సమీర్, సహాయ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకొని గురువారం వినాయక నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా సహాయ యూత్ ఆధ్వర్యం లో కౌన్సిలర్ సహన సమీర్‌కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వాసవి నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన కౌన్సిలర్ సహనాసమీర్ సహాయ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్యామ్ పంతులు, నాయకులు ఆంజనేయులు, జయవర్ధన్, మెట్టు రాములు, గౌతం , రమేష్, దీప్, సాగర్, సందీప్, తరుణ్, నిఖిల్, శివ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

గజ్వేల్, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః నేటి యువత భగత్‌సింగ్‌ను స్ఫూరిగా తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేజిబివి పాఠశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ కీలక పాత్ర పోషించారన్నారు. భగత్‌సింగ్ చిన్నతనంలో జలియన్ వాలాబాగ్ వద్ద దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో ఎంతో మరణించిన దృశ్యాన్ని కల్లారా చూసి చలించిపోయి అప్పటి నుండి దేశ స్వాతంత్ర్యం కోసం తాను కూడా పోరాడాలని నిశ్చయించుకున్నాడన్నారు. బ్రిటీష్‌వారు భగత్‌సింగ్ పోరాటాలకు భయపడి భగత్‌సింగ్‌కు ఉరి శిక్ష విధించారన్నారు. చనిపోయే ఉందు సైతం దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో భగత్‌సింగ్‌లు పుట్టుకొస్తారని చిరునవ్వుతో




ఉరికంబాన్ని ముద్దాడిన భగత్‌సింగ్‌ను మనం స్ఫూర్తిగా తీసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్, పట్టణ నాయకులు ప్రణయ్, భారత్, లాస్య, స్వేచ్ఛ, వెన్నెల, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి




సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 28 , మనం న్యూస్‌: బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు భగత్‌సింగ్ అని, ఆయన పోరాటాన్ని విద్యార్థి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏఐవైఎఫ్, ఏటీయుసి జిల్లా కార్యదర్శులు కనుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్‌లు అన్నారు. గురువారం భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏఐవైఎఫ్, ఏటియుసి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమ తరంగంలా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములు చేసిన వీరుడు భగత్‌సింగ్ అన్నారు. 14 ఏళ్లకే భారత స్వాతంత్ర సంగ్రామంలోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క భగత్‌సింగ్ అన్నారు. 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి సుధాకర్, ఏఐవైఎఫ్-ఐటీయుసి జిల్లా నాయకులు రాజు, సురేందర్, బాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

**-పిడిఎస్‌యు ఆధ్వర్యంలో...**

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. శ్రీకాంత్ అన్నారు. కామ్రేడ్ షహీద్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో పిడిఎస్‌యు -పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల అరాచకాలు తీవ్రం చేస్తూ లాలాలజపతిరాయ్‌ని కొట్టి చంపడంతో భగత్‌సింగ్ ప్రజల్లో విప్లవ కాంక్ష రగిలించే విధంగా అసెంబ్లీలో పొగబాంబులు వేసి భారతీయుల సత్తా చాటాడని కొనియాడారు. నూనూగు మీసాల ప్రాయంలోనే ఉరికంబం ముద్దాడిన వ్యక్తి అన్నారు. దేశంలో రోజురోజుకు ఆకలి, అసమానతలు, పేదరికం, నిరుద్యోగ సమస్యలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. యువత భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఇలాంటి సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు కె.ఎస్. అనిల్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేష్, విద్యానాథ్, ఇంజనీరింగ్ వింగ్ కన్వీనర్ సాయి కార్తీక్, కో కన్వీనర్ వంశీ, పట్టణ నాయకులు తిరుపతి, శ్రీధర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచించాలి

## విజ్ఞప్తి చేసిన మండల శ్రీరాములు



చేర్యాల, సెప్టెంబర్, 28 , మనం న్యూస్‌: జనగామ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు లేకుండాపోతుందని, బీసీలను చిన్నచూపు చూస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఆప్కో చైర్మన్ మండల శ్రీరాములు అన్నారు. గురువారం ఆకునూరు గ్రామంలోని బోయిని రాజు ఫామ్ హౌజ్‌లో జరిగిన సమావేశంలో మండల శ్రీరాములు మాట్లాడారు. జనగామ బిఆర్ఎస్ టికెట్ బిసి బిడ్డనైన తనకే ఇవ్వాలని కోరారు. జనగామలో భారీ ఎత్తున 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ జనగామపై మరోసారి పునరాలోచించి సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లారం అభివృద్ధికి రూ.1 కోటి 33 లక్షలు



చిన్నకోడూరు, సెప్టెంబర్, 28 , మనం న్యూస్‌: మల్లారం గ్రామ అభివృద్ధిలో భాగంగా ఆయా నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు రూ.1 కోటి 33 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ జ్యోతి ఆంజనేయులు తెలిపారు. గాంధీజీ కలలుగన్న పల్లెల అభివృద్ధి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కళ్లారా చూస్తున్నామన్నారు. తమ గ్రామ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయడం పట్ల సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల ఫ్లెక్సీకి గ్రామ పంచాయతీ వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ప్రకటించకుంటే బిఆర్ఎస్‌ను తరిమికొడుతాం

## బీజేపి సిద్దిపేట, జనగామ జిల్లాల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, దశమంతరెడ్డి



చేర్యాల, సెప్టెంబర్, 28 , మనం న్యూస్‌: ఎంతో ఘన చరిత్ర కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకుంటే బిఆర్ఎస్ పార్టీ నేతలను ఈ ప్రాంతం నుండి తరిమికొడుతామని బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డిలు అన్నారు. గురువారం చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై జేఏసి ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు గురువారం 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో నాలుగు మండలాల బీజేపి నాయకులు పాల్గొనగా ముఖ్య అతిథులుగా హాజరైన దూది శ్రీకాంత్‌రెడ్డి, ఆరుట్ల దశమంతరెడ్డిలు మాట్లాడుతూ నాడు వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా నిజాం రజాకార్లను తరిమికొట్టిన నేల చేర్యాల ప్రాంతమని గుర్తు చేశారు. తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలిగిన ప్రాంతం నేడు అస్తిత్వాన్ని కోల్పోయి అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతిలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానికేతరుడైనా ఈ ప్రాంత ప్రజలు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతంలో కబ్జాలు చేయడం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. బీజేపి అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని తెలిపారు. రెవెన్యూ డివిజన్ సాధనలో జేఏసి పక్షాన బీజేపి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ దీక్షలో బీజేపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు మాజీ ఎంపిపి తోకల ఉమారాణి, బీజేపి రాష్ట్ర నాయకులు పోతిగంటి రాందాస్, బీజేపి నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బీజేవైయం జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్ గౌడ్, ఎస్టీ మోర్చ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ నాయక్, బీజేపి జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్‌రెడ్డితోపాటు జేఏసి చైర్మన్ రామగ్గ పరమేశ్వర్, కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, జేఏసి డివిజన్ నాయకులు అందె అశోక్, గూడ రాజిరెడ్డి, మిట్టపల్లి నారాయణరెడ్డి, తడక లింగం, బిజ్జ రాము, పోతుగంటి ప్రసాద్, తాడెం వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కనకయ్య ఆకస్మిక మరణం బాధాకరం

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జేడిపల్లి రాంరెడ్డి



తొగుట, సెప్టెంబర్, 28 , మనం న్యూస్‌: తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన యువ రైతు బుర్క కనకయ్య (43) అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జేడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కనకయ్య గురువారం ఉదయం మరణించగా మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. మృతుని భార్య భాగ్యమ్మ, కుమార్తెలు శ్రావణి, పూజ, కుమారుడు నందులను పరామర్శించి, ఓదార్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కనకయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, నాయకులు పిట్ల వెంకటయ్య, నర్సింలు, నాగులపల్లి సుందరం, గంగోళ్ల వెంకటయ్య, సుతారి రాంబాబు, ఎంగలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరి యాదవ్ ఎన్నిక పట్ల హర్షం

తొగుట, సెప్టెంబర్, 28 , మనం న్యూస్‌: ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఎన్నిక కావడం పట్ల సిద్దిపేట గొర్ల కాపరుల సహకార సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా జేడి కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులుగా శ్రీహరి యాదవ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు గొల్ల కురుమల సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గొర్ల కాపరుల సహకార సంఘం తరుపున పొత్కుల వెంకటేశం, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ యాదవ సంఘం అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్, సిద్దిపేట ఎల్లం యాదవ్, గణేష్ యాదవ్, కన్నా యాదవ్, గజ్వేల్ యాదవ సంఘం అధ్యక్షులు బండారు వెంకటయ్య, దౌల్తాబాద్ మండల యాదవ సంఘం అధ్యక్షులు బి. సత్యం, యువజన సంఘం అధ్యక్షులు శేఖర్‌లు శ్రీహరి యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# రూ. 300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు

**ఈనెల 30న పనులు ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు**

నంగునూరు, సెప్టెంబర్, 28, మనం న్యూస్ః నంగునూరు మండల పరిధిలోని నర్మెట గ్రామంలో 60 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఈనెల 30వ తేదీన మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు జెడ్పిటిసి తడిసిన ఉమ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నర్మెట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన నర్మెట గ్రామంలో ఆధునిక టెక్నాలజీతో నిర్మించబోయే పామాయిల్ ఫ్యాక్టరీని మంత్రి హరీష్‌రావు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభించనున్నారన్నారు. మండలానికి పామాయిల్ ఫ్యాక్టరీని మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజాప్రతి నిధులు , మండల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, పిఏసిఎస్ ఛైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, సంగు పురేందర్, సర్పంచ్ ఎం.డి. అజిత్, ఎంపిటిసి బాబు, రైతు



సమన్వయ సమితి మండల అధ్యక్షులు బద్దిపడిగ కిష్టారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీజేపి నాయకుల పరామర్శ



మిరుదొడ్డి, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సిద్దాల పర్శరాములు కుటుంబాన్ని గురువారం బీజేపి నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు ఇటీవల మృతి చెందిన పర్శరాములు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయంగా బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, బూత్ అధ్యక్షులు లింగాల సదానందరెడ్డి, నాయకులు కరుణాకర్, సంజీవ్, కుమార్, రాజు, కమ్మరి స్వామి, రాములు, లింగం, రమేష్, ఎల్లంతోపాటు తదితరులు ఉన్నారు.

## ఆశా కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి**




మిరుదొడ్డి, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః ఆశా కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్ల సమ్మె నాల్గవ రోజుకు చేరడంతో మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కరోనా అలవెన్స్ 16 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. లేనిపక్షంలో మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దెల అంజయ్య, ఆశా కార్మికులు బాలమణి, కవిత, మాలతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్**

**చెవిలో పువ్వు పెట్టుకొని ఆశా వర్కర్ల నిరసన**




తొగుట, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ డిమాండ్ చేశారు. తొగుట మండల ఎంఆర్ఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మె నాలుగవ రోజు చెవిలో పువ్వు పెట్టుకొని వినూత్నంగా తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారికి సిఐటియు జిల్లా కోశాధికారి జి. భాస్కర్ మద్ధతు తెలిపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాలుగా 28 వేల మంది పని చేస్తున్నారని, వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ తదితర జబ్బులను గుర్తిస్తూ గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ఆశా కార్యకర్తల సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లను ప్రకటించిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పారితోషికం లేని పనులను ఆశాలతో చేయించవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలపై స్పందించని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రవీణ, రాజకల, లక్ష్మి, పద్మ, స్వేచ్ఛ, నవీన, సాజిద, పుష్పలత తదితరుల పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీలో అడ్డగోలు అవినీతి

**కురుమ సంఘం మండల యూత్ అధ్యక్షులు అక్కి సంతోష్**



చిన్నకోడూరు, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అడ్డగోలుగా అవినీతి జరుగుతుందని కురుమ సంఘం మండల యూత్ అధ్యక్షులు అక్కి సంతోష్ ఆరోపించారు. ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల కాపర్ల సహకార సంఘం ఎన్నికలు జరపకుండా గత ఛైర్మన్‌నే తిరిగి ఛైర్మన్‌గా ప్రకటించడం వెనుక ఉన్న మతలాబు ఏంటో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి ఛైర్మన్‌గా ఒకే వ్యక్తిని ఎన్నిసార్లు ఈ విధంగా నియమిస్తారంటూ ఆయన ప్రశ్నించారు. సహకార సంఘంలో కురుమలకు అవకాశం కల్పించాని ఇటీవల కురుమలం మంత్రికి విన్నవించినా తమ మాటలు లెక్క చేయలేదన్నారు. ఇప్పుడు ఐదవసారి సహకార సంఘం ఛైర్మన్‌గా ఎన్నికైన వ్యక్తి గొర్ల పేరుతో గొల్లకురుమల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నాడంటూ ఆరోపించారు. గొర్రె పిల్లల కోసం లక్ష డెబ్బై వేల రూపాయలను పథకంగా ప్రవేశపెడితే కనీసం లక్ష రూపాయల విలువ చేసే గొర్రె పిల్లలను కూడా అందించడం లేదన్నారు. తక్షణమే ఉమ్మడి మెదక్ జిల్లా గొర్ల కాపరుల సంఘం ఛైర్మన్‌గా ప్రకటించిన వ్యక్తిని తొలగించి గొర్ల పథకంలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ఇప్పటికైనా తమ మాటను లెక్కచేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కురుమలందరం కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## అనాథలైన ఆడకూతుర్లకు ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఆడకూతుర్లకు పీర్లపల్లి సబ్ సెంటర్ ఏఎన్ఎం అమృత రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించారు. పీర్లపల్లి సబ్ సెంటర్‌లో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న అమృత సిస్టర్ జూలై 3వ తేదీన కుటుంబీకులు అకాల మరణం చెందడంతో వారిరువురు ఆడపిల్లలు అనాథలుగా మిగిలారు. విషయం తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిలా తుర్కపల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది తమకు తోచిన సాయంగా (మహేశ్వర ప్రసాద్, బషీరుద్దీన్, నర్సయ్య, సునీల్ కుమార్, సావిత్రి, లలిత, ఆరోగ్య, హేమలత, వినోద, మాధవి) డబ్బులు పోగుచేసి పంపించారు. ఈ మేరకు జగదేవ్‌పూర్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించి రిటైర్ అయిన సావిత్రి సిస్టర్ చేతుల మీదుగా గురువారం ఆర్థిక సహాయం అందించారు.

# హుస్నాబాద్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం

**ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ వినోద్ కుమార్**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

హుస్నాబాద్,సెప్టెంబర్ 28,(మనం న్యూస్)ః వచ్చే నెల 1 న హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్స్‌లో అక్టోబర్ 1 న దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ హజరవుతారని వారు తెలిపారు. కావున దివ్యాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు శీలం రాజిరెడ్డి, మెడబోయిన వెంకటేశ్, సరిత, ఆవుల పద్మ, రాజు, సంపత్, రాజశేఖర్‌రెడ్డి,



సమ్మయ్య, లింగయ్య, కనకయ్య, శ్రీనివాస్, భిక్షపతి, సత్తయ్య, తదితరులున్నారు.

# గొల్లకుర్మలకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-గొర్రెల పంపిణీ డబ్బులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలి**

**-గొల్లకుర్మ కాపర్ల సంఘం అధ్యక్షులు మల్లేశం యాదవ్**

మిరుదొడ్డి, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకుర్మలకు తీవ్ర అన్యాయం చేస్తుందని గొల్లకుర్మ కాపర్ల సంఘం అధ్యక్షులు మల్లేశం యాదవ్ అన్నారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రం లో గొల్ల, కుర్మ కులస్తులు గొర్లతో రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెల కొనుగోలు కోసం ప్రభుత్వం నేరుగా డబ్బులను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తామని తెలపడంతో ఆరు నెలల క్రితం డిడిలు కట్టినప్పటికీ నేటికీ గొర్రెల పంపిణీ చేయలేదని ఆరోపించారు.







రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు లేకుండా ప్రతి లబ్ధిదారుడికి నేరుగా రూ. 1 లక్ష 75 వేలు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన ప్రతి గొర్లకాపరులకు నెలకు రూ.3 వేల పింఛన్‌తోపాటు ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి రూ. 6 లక్షల ఇన్సూరెన్స్‌ను ప్రకటించాలని కోరారు. గొర్రెపిల్లలను మేపడానికి ప్రతి గ్రామంలో సుమారు 20 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొల్లకుర్మలు గోపాల్, యాదమల్లు, రాజుతోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల గొల్లకుర్మలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ**

**కో-ఆర్డినేటర్ అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి**



హుస్నాబాద్,సెప్టెంబర్ 28,(మనం న్యూస్)ః ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆయిలేని మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేసారు. సీజనల్ వ్యాధులు సోకడంతో ఆయన గురువారం ప్రభుత్వా సుపత్రిని సందర్శించి రోగుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో ప్రజలు కష్టాలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వైద్యు లెవరూ కూడా అందుబాటులో ఉండటంలేదని ఆయన ఆరోపిం చారు. 50 పడకలు ఉంటే ఒకే ఒక్క వైద్యుడు వస్తున్నారని దీని పై ఎమ్మెల్యే వెంటనే చొరవ చూపి పేదలకు సరైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ సర్కార్ హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిని సందర్శిస్తే అర్ధమవుతుందన్నారు. ఈసిజి తీస్తే దాని నుండి కనీసం పేపర్ కూడా బయటకు రావడంలేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించకపోతే వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో అందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## కోలాహలంగా గణనాథుని నిమజ్జనం

**మహిళల కోలాటం, ధూంధాం**



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః నవరాత్రుల పాటు భక్తులచే పూజలందుకున్న గణనాథులు జగదేవ్‌పూర్‌లో భక్తుల నృ త్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య సంబురంగా గంగమ్మ ఒడిలోకి చేరా డు. జగదేవ్‌పూర్‌లో మహిళల కోలాటాలు ధూంధాం, డప్పు కళాకా రుల ఆటపాటలు, యువకుల నృత్యాల మధ్య వినాయకుడి నిమజ్జ నం వైభవంగా సాగింది. గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా వారి ఆటపాటలు, డాన్సులతో అందరినీ ఆకట్టుకున్నారు. డిజే పాటలతో మహిళల కోలాటం, నాయకులు భక్తి శ్రద్ధలతో నిమజ్జనంలో మునిగిపోయారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



గజ్వేల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః ముట్రాజ్‌పల్లికి చెందిన మాధగారి యాదగిరి అకాల మరణంతో వారి కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. యాదగిరి మృతి చెందిన విషయం తెలు సుకున్న మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి బాధిత కుటుం బాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం అందించి ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి నాయిని యాదదిరి, నక్క రాములు గౌడ్, దేవులపల్లి ఆంజనేయులు, జహంగీర్ ఖాన్, శ్రీకాంత్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# బీసీలనే గెలిపించుకుందాం

**మహిళా బిల్లులో ఓబీసీలకు అన్యాయం**

**బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్**




కోహెడ,సెప్టెంబర్ 28,(మనం న్యూస్)ః పార్టీలకతీతంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నేతలనే ఎన్నుకుందామని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ అన్నారు. మండలంలోని వింజపల్లి, రాంచంద్రాపూర్, వరికోలు గ్రామాల్లో పల్లె పల్లెకు బీసీ చైతన్య కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ వ్యతిరేక దోరణితో బీసీలను మోసం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు అంటూ మహిళా బిల్లు ప్రవేశపెట్టారు కానీ ఓబీసీ మహిళలను పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయం అన్నారు. బీసీల మీద ప్రేమ ఉంటే వెంటనే కుల గణన చేయాలని ఆయన డిమాండ్ చేసారు. పెంచిన గ్యాస్ ధరలను మరిపించడానికే మహిళా బిల్లును తీసుకువచ్చారంటూ హేళన చేసారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి చంద్రమౌళి, గర్రెపల్లి వీరయ్య, పర్శరాములు, గోపగోని శంకర్, నేరేళ్ళ తిరుపతి, సదానందం, రాజయ్య, తదితరులున్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి

**లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

హుస్నాబాద్,సెప్టెంబర్ 28, (మనం న్యూస్)ః పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా అని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. అక్కనపేట మండలం గోవర్ధనగిరి గ్రామా నికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.55 వేలు విలువ గల చెక్కులను ఆయన అంద జేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తంలా ఉపయోగపడుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని, వ్యాధి బారిన పడి చికిత్సకు నోచుకోలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల ఆరోగ్యానికి భరోసాగా ఉంటుందని, ఎంతో మంది పేద ప్రజలు ఈ



సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులున్నారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మిరుదొడ్డి, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మం డల శాలివాహన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షులుగా చౌదర్‌పల్లి కుమార్, అధ్యక్షులుగా నక్షత్ర స్వామి (భూం పల్లి) , ఉపాధ్యక్షులుగా బాగులు, ప్రధాన కార్యదర్శిగా బాలమల్లు, కోశాధికారిగా బాలయ్య, ప్రచార కార్యదర్శిగా దుబ్బరాజం, కార్యదర్శులుగా స్వామి, సహాయ కార్యదర్శులుగా సిద్ధిరాములు, కార్యవర్గ సభ్యులుగా చంద్రం, ప్రశాంత్‌లతోపాటు తదితరులను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నక్షత్ర స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు అక్బర్‌పేట భూంపల్లి మండల శాలివాహన కమ్మరి కులస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాలివాహన సమస్యల పరిష్కారం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల శాలివాహన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి

**చెరువుల్లో ఉచితంగా చేపపిల్లలు వదులుతున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే**

**సబ్సిడీ పై వలలు, వాహనాలు అందజేస్తున్నాం**

**మత్స్య సంపద పై పూర్తి హక్కులు మత్స్యకారులకే**

**ఎల్లమ్మ చెరువులో చేప పిల్లలు విడుదల**

**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

**గంగపుత్రుల ఆర్థికాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం**

**రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్**



హుస్నాబాద్,సెప్టెంబర్ 28,(మనం న్యూస్): మత్స్యకారుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పట్టణ కేంద్రం లోని ఎల్లమ్మ చెరువులో మూడు లక్షల చేప పిల్లలను రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్‌తో కలిసి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో 49 లక్షల 87 వేల 876 చేప పిల్లలను వదులుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని చెరువు ల్లో ఉచితంగా చేప పిల్లలు వదులుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అన్నారు. మత్స్యకారులకు తెలంగాణలో మత్స్య సంపద పై పూర్తి హక్కులు మత్స్యకారులకే సొంతమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత మత్స్యకారులు సంతోషంగా ఉండాలనే చేప, రొయ్య పిల్లలను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తున్నదని చెప్పారు. సబ్సిడీ పై గతంలో టూవీలర్స్, ఆటోలు అందజేసామని ఆయన గుర్తు చేసారు. ప్రస్తుతం మత్స్యకారులకు సబ్సిడీ పై వలలు, వాహనాలు అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తద్వారా పెరిగిన చేపలను మత్స్యకారులు పట్టుకుని వాటిని అమ్ముకుని వారి యొక్క ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని తద్వారా గణనీయమైన తలసరి ఆదాయం పెరిగిందని ఎమ్మెల్యే సతీశ్ సంతోషం వ్యక్తం చేసారు. ఆనంతరం మండలంలోని పోతారం(ఎస్) గ్రామ శివారులోని శుభం గార్డెన్‌లో హుస్నాబాద్, అక్కనపేట, కోహెడ మండలాలకు చెందిన మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే సతీశ్ అందజేసారు. ఆనంతరం రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ మాట్లాడుతూ పురుషుల మత్స్యకారుల సొసైటీ ఉన్నట్లుగానే మహిళలకు కూడా మత్స్యకా రుల సొసైటీ ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. మత్స్యకారు లకు టూవీలర్లు, ఆటోలు గతంలో అందిచనట్లుగా త్వరలో అందిస్తామన్నారు. మత్స్యకారుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగంచుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, ఎంపీపీ లకావత్ మానస, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, కౌన్సిలర్‌లు కొంకటి నళిని, బొజ్జ హరీశ్, బొల్లి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్, బీఆర్ఎస్ నాయకులు, మత్స్యకారులు, తదితరులున్నారు.







# సూర్య చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఐ మున్నూరు కృష్ణ**

దుబ్బాక, సెప్టెంబర్ 28, మనం న్యూస్: వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుబ్బాక పట్టణంలో సూర్య చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళలో సూర్య చైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ మేరకు గురువారం రోజున కిష్టమ్మగారి సుజాత కృష్ణారెడ్డి నేతృత్వంలో సూర్య చైతన్య యూత్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన



అనంతరం కిష్టమ్మగారి సుజాత కృష్ణారెడ్డితో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీ స్సులు అందరిపై ఉండి ప్రజలంతా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా, సాంప్రదాయబద్ధంగా, ఐక్యతతో అందరూ కలిసి వినాయక నవరాత్రి ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎప్పటికప్పుడు సూర్య చైతన్య యూత్‌కు అండగా నిలుస్తూ యూత్ సభ్యులకు సహకరిస్తున్న సుజాత కృష్ణారెడ్డి దంపతులు ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో సిఐ మున్నూరు కృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చింతల సాయి, చౌకి కృష్ణ, గజం వెంకటేష్, రంగం నవీన్, కారంపూరి వంశీ, బింగి వేణు, వడ్ల భాను తదితరులు పాల్గొన్నారు.



**-ఎంపి ప్రత్యేక పూజలు**

సూర్య చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని వద్ద మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరిపై గణనాథుని ఆశీస్సులుండా లని, ప్రతి సంవత్సరం మరింత శోభాయమానంగా విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు ఏటకేటా ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా సూర్య చైతన్య యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించడం పట్ల ఆయన యూత్ సభ్యులను అభినందించారు. అనంతరం అన్నదాన దాత కిష్టమ్మగారి సుజాత కృష్ణారెడ్డి ఎంపికి శాలువా కప్పి సన్మానించారు.





# బీజేపిలోకి కొనసాగుతున్న వలసలు

**కాంగ్రెస్ నుండి బీజేపిలో చేరిన మనోహర్ యాదవ్**

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన**

**ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 28, మనం న్యూస్: కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశాభివృద్ధికి, ఆర్థిక పురోగతికి అన్ని వర్గాల సంక్షేమానికి చేస్తున్న కృషికి ఆకర్షితులై నేడు బీజేపిలోకి వలసలు పెరుగుతున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేర్కొన్నారు. దుబ్బాక మండలం గోసాన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాడుగుల మనోహర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి గురువారం రోజున బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే రఘునం దన్‌రావు క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపి పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. కేంద్రంలో బీజేపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలో బీజేపి పార్టీలోకి వలసలు పెరుగుతున్నా యని, ఇవి మరికొద్ది రోజుల్లో మరింతగా పెరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, బూత్ అధ్యక్షులు అక్కదేవిరెడ్డి, గౌతమ్ గౌడ్, సాయిరెడ్డి, మాడుగుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన

## జిన్నారం మండలంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సుడిగాలి పర్యటన

## ఘన స్వాగతం పలికిన ప్రజలు, ప్రజాప్రతినిధులు



జిన్నారం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: జిన్నారం మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ పల్లెలు నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే అత్యుత్తమ గ్రామ పంచాయతీలుగా నిలుస్తూ అవార్డులు పొందుతున్నాయన్నారు. లక్ష రూపాయల నిధుల కోసం రోజులు తరబడి వేచి చూసే పరిస్థితుల నుండి కోట్ల రూపాయలతో శరవేగంగా అభివృద్ధి జరిగే పరిస్థితులు ఉత్పన్నం చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. జిన్నారం మండల పరిధిలోని 13 గ్రామపంచాయతీల్లో రూ.8.45 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గురువారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జీఎంఆర్ శంకుస్థాపనలు,ప ప్రారంభోత్సవాలు చేశారు. ప్రణాళికాబద్ధంగా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ పల్లెలు దేశంలో అత్యున్నత స్థాయిలో నిలిచి అవార్డులు పొందుతున్నాయన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలోని 40 గ్రామ పంచాయతీలకు సొంత నిధులతో ట్రాక్టరుల అందించడంతోపాటు ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు జీఎంఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కేంద్రం అందిస్తున్న ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయతీల నిర్వహణకే సరిపోతున్న దరిమిలా మౌలిక సదుపాయాల కోసం నిధుల కొరత ఏర్పడుతుందని గుర్తించిన ప్రభుత్వం పల్లె/పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా నిధుల లేమి లోటును భర్తీ చేస్తుందన్నారు. ఎన్నికల



సమయం ఆసన్నమైన వేళ ఆచరణకు సాధ్యంకాని హామీలను గుప్పిస్తూ ప్రతిపక్షాలు జిమ్మిక్కులు చేస్తున్నాయని విమర్శించారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయడం చేతకాని ప్రతిపక్ష పార్టీలు తెలంగాణలో ప్రగల్బాలు పలుకుతుండడం వారి పనితీరుకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు జీఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎంపిటిసి వెంకటేష్ గౌడ్, ఎంపిపి రవిందర్ గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ

## విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: రజాకార్లతో పోరాడి బానిస బతుకుల విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలని, ఆమె అడుగు జాడల్లో నడవాలన్నారు. అనంతరం సర్పంచ్ కొరివి ఆంజనేయులు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి గ్రామంలో కులమత భేదాలు లేకుండా ప్రతి కులభవనాలు ఎమ్మెల్యే సహకారంతోనే నిర్మించామన్నారు. ఎలాంటి తారతమ్యం లేని ఇలాంటి గొప్ప నాయకున్ని మూడవసారి పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి సర్పంచ్ ఆంజనేయులు శాలువా, పూల దండతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో రజక సంఘ భవనం ఏర్పాటు కోసం విన్నవించిన వెంటనే స్పందించి గూడెం సొంత డబ్బులతో రజక భవన నిర్మాణ పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ కుంచాల ప్రభాకర్, జిల్లా యువత అధ్యక్షులు, ఎంపిటిసి వెంకటేశం గౌడ్ పోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి, మంగంపేట గ్రామ సర్పంచ్ నరేందర్, నల్తూరు గ్రామ సర్పంచ్ జనార్ధన్, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పెర మహేష్‌తోపాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా సీఎం కేసీఆర్

## -ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## -మహిళా బిల్లుతో మహిళల సాధికారతకు బీజేపి కృషి

## -ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్ 28, మనం న్యూస్: పేదింటి ఆడపడుచులను ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున దుబ్బాక పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 229 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆడపడుచుల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా రూ. 1,00,116లు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలుకు ఆచరణ కాని హామీలను ప్రజల ముందుకు తెస్తున్నారని, అది ఏ ఒక్కటి కూడా నెరవేరదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసేది బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. తెలంగాణలో మరోమారు సీఎం కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యమన్నారు. మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, ఇంటింటికి తాగునీరు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పుట్టిన శిశువు ఆరోగ్యం కేసీఆర్ కిట్, గర్భిణీ స్త్రీల కోసం పౌష్టికాహారం న్యూట్రీషన్ కిట్‌లు అందించడం జరుగుతుందన్నారు.

**-ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ**

మహిళా సాధికారత కోసం చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యం కోసం కేంద్రంలోని



నరేంద్రమోదీ ప్రభుత్వం 33 శాతం మహిళా బిల్లును ప్రవేశపెట్టడం గొప్ప విషయమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయంగా అత్యున్నత స్థాయిలో ఎదగాలనే లక్ష్యంతోనే నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జెడ్పిటిసి కడతల రవిందర్‌రెడ్డి, ఏఎంసి ఛైర్‌పర్సన్ చింతల జ్యోతికృష్ణ, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# పేకాట రాయుళ్ల అరెస్ట్

## ఐదు మోటార్ సైకిళ్లు, నగదు స్వాధీనం



సిద్దిపేట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లిలోని ఓ రాజకీయ నాయకుడి గెస్ట్‌హౌజ్‌లో పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు మూడవ పట్టణ సిఐ భానుప్రకాష్ తెలిపారు. ఎన్సాన్‌పల్లి గ్రామంలోని ఓ రాజకీయ నాయకుడికి చెందిన గెస్ట్ హౌజ్‌లో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారన్నారు. పేకాట ఆడుతున్న ఎన్సాన్‌పల్లికి చెందిన ఆకుల మల్లయ్య, ఈట్ల స్వామి, దుబ్బాక దేవాగౌడ్, పెండ్యాల సుధాకర్‌రెడ్డి, పోతుగంటి హనుమంతారెడ్డి, బాల్‌రాజ్ అంజయ్యలు పేకాట ఆడుతుండగా పట్టుకొని వారి నుండి ఐదు మోటార్ సైకిళ్లు, రూ. 6070 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రాబరీ కేసును ఛేదించిన పోలీసులు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః మైత్రివనం ప్రగతివనం ఆత్మీయ అపార్ట్‌మెంట్‌లో రెండు వారాల క్రితం గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి తుపాకీతో బెదిరించి 6.3 తులాల బంగారం లాక్కొని వెళ్లిన కేసును సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ సిబ్బందితో కలిసి నూతన టెక్నాలజీని ఉపయోగించి గురువారం నిందితుడిని పట్టుకున్నారు. దుబ్బాక మండలం పెద్దచీకోడు గ్రామానికి చెందిన చాకలి రవి అలియాస్ పున్న రవి దొంగతనం నేరాన్ని ఒప్పుకొని తాను దొంగిలించిన బంగారు వస్తువులను తన నుండి స్వాధీనపరుచుకున్నారు. 2009 సంవత్సరంలో సౌదీ అరేబియాకు బతుకుదెరువు కోసం వెళ్లి కరోనా సమయంలో 2020లో పెద్దచీకోడుకు తిరిగివచ్చి చెడు అలవాట్లకు అలవాటు పడి డబ్బులు ఖర్చు చేశాడు. సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మీషో యాప్ ద్వారా ఒక లైటర్ పిస్టోల్‌ను కొనుగోలు చేసి అపార్ట్‌మెంట్‌లోని నాలుగవ అంతస్తులో ఇద్దరు డాక్టర్లు, నాగలక్ష్మిలు నివసిస్తున్నారనే సమాచారాన్ని తెలుసుకొని ఈ నెల 14న పథకం ప్రకారం ఇంట్లోకి దూరి నేరానికి పాల్పడ్డాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నేరస్తున్ని పట్టుకున్నారు. సిద్దిపేట పట్టణ ప్రజలందరూ వారు నివసిస్తున్న ఇండ్లు, అపార్ట్‌మెంట్లలో సిసి కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 15 రోజులకోసారి సిసి కెమెరాలు పని చేస్తున్నాయో లేదో తనిఖీ చేసుకోవాలన్నారు. ప్రజల రక్షణలో సిసి కెమెరాలు ముఖ్య పాత్ర వహిస్తాయని సిపి శ్వేత తెలిపారు.

# హరిత విప్లవ సృష్టికర్త స్వామినాథన్ మృతి తీరని లోటు

## గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్, సెప్టెంబర్, 28 , మనం న్యూస్ః భారత దేశంలో హరిత విప్లవానికి శ్రీకారం చుట్టి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ మృతి భారత వ్యవసాయ రంగానికి తీరని లోటని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగ అభివృద్ధికి స్వామినాథన్ ఎంతో శ్రమించి బలమైన పునాది వేశారన్నారు. కొత్త వంగడాలను సృష్టించడం ద్వారా భారతదేశంలో ఆహార ధాన్యాల కొరత లేకుండా హైబ్రిడ్ వంగడాలను స్వామినాథన్ కనిపెట్టాడని కొనియాడారు. ఆయన కృషి ఫలితమే నేడు వ్యవసాయ ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించిందన్నారు. జీవిత కాలం వ్యవసాయ రంగం కోసం రైతుల శ్రేయసు కోరి అనునిత్యం శ్రమించిన స్వామినాథన్ భారత చరిత్రలో తనదైన ముద్రను వేసుకున్న గొప్పవారన్నారు.



# ఘనంగా వినాయకుడి శోభాయాత్ర



మిరుదొడ్డి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో బాలగణేష్ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుని శోభాయాత్ర నిర్వహించారు. బుధవారం సాయంత్రం మొదలైన శోభాయాత్ర గురువారం వరకు సాగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వినాయకుడి లడ్డు వేలం పాటలో తొమ్మిది వేలకు రెడ్డిపల్లి సంతోష్‌రెడ్డి దక్కించుకోగా బాలగణేష్ లడ్డును లింగంపల్లి విజయ్‌కుమార్ దక్కించుకున్నారు. అనంతరం మహిళలు, యువకులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ గంగమ్మ ఒడిలోకి గణనాథున్ని సాగనంపారు.

# బీజేపి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు



సంగారెడ్డి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః భగత్‌సింగ్ జయంతి సందర్భంగా కొత్త విద్యుత్ ఆఫీస్ వద్ద ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి బీజేపి సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోచారం రాములు మాట్లాడుతూ భగత్‌సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో లక్షలాది యువకులకు స్ఫూర్తినిచ్చారని, అతి చిన్న వయసులోనే ఉరికంభం ఎక్కాడన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మందుల నాగరాజ్, కసినివాసు, దోమల విజయ్‌కుమార్, ఏబివిపి శ్రీకాంత్, శివంగుల నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతి, సూర్యనాయక్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యుల నియామకం

## సభ్యులుగా నాయకం వెంకటేష్, దరిపల్లి శ్రీనివాస్‌లు

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు





సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారంన ఇయమించారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా బిఆర్ఎస్ నాయకులు నాయకం వెంకటేష్, దరిపల్లి శ్రీనివాస్‌లను మంత్రి హరీష్‌రావు నియమించారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో మొత్తం 18 మంది సభ్యులు ఉంటారు. ఈ సందర్భంగా వారిని మంత్రి హరీష్‌రావు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకం వెంకటేష్, దరిపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన మంత్రి హరీష్‌రావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉచితంగా నీరందించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య




గజ్వేల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉచితంగా నాణ్యమైన నీటిని అందించాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర నియోజకవర్గాల్లో బాలవికాస సహాయంతో మున్సిపల్ తోపాటు గ్రామాల్లో నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే మంచినీరు అందిస్తున్నారన్నారు. ప్రజలకు వ్యాధులు వ్యాపించకుండా మంచినీరు అందించాలన్నారు. మంచినీటి కొనుగోలు కోసం ప్రతి కుటుంబం సుమారు రూ.500 నుండి వేయి రూపాయలు ఖర్చు చేస్తుందని, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తుంటే నీటి లీకేజీలు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే వ్యాధుల వల్ల వైద్యానికి అప్పులపాలు కావాల్సి వస్తుందన్నారు. కావున వెంటనే గజ్వేల్ నియోజకవర్గంలో నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉచితంగా నీరు అందించాలన్నారు.

# క్రమశిక్షణ, ధార్మిక చింతనల కలయికే మిలాద్ ఉన్ నబీ

## టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయిక మిలాద్ ఉన్ నబీ పర్వదినం అని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలో దారుసలాం పెద్ద మసీద్ వద్ద ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు గురువారం నిర్వహించారు. మైనార్టీ నాయకులు చింతా ప్రభాకర్‌కు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.





ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావేరి పటేల్ ఎన్ఆర్ఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మైనార్టీ సోదరులు ఒక్కటై చింతా ప్రభాకర్‌కు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. మైనార్టీ నాయకులు చింతా ప్రభాకర్‌కు పూర్తి మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగు విజయలక్ష్మి రవి, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రవి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెరమాళ్ల నర్సింలు, కంది జెడ్పిటిసి కొండల్‌రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ అంజాద్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి బప్పా మోరియా...

### -ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

### -వివిధ వేషధారణలతో అలరించిన నృత్యాలు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కోలాటాలతో, డాన్సలతో, నృత్యాలతో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులతో నిమజ్జనోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా అందరినీ ఆకట్టుకున్నాయి. వీరసావర్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన నాందేడ్ కళాకారులచే డప్పు చప్పుళ్లతో, శ్రీరాముని ప్రతిమతో నిమజ్జనోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సంతోషిమాత ఫ్యామిలీ అసోసియేషన్ ఆద్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి చివరి రోజైన గురువారంనాడు

కుటుంబ



సమేతంగా




ఏకరూప దుస్తులు ధరించి కళాకారుల బృందంచే ఆటపాటలతో గణేష్ శోభాయాత్ర నిర్వహించారు. అంబికా ఆర్కేడ్ ఆధ్వర్యంలో సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. కాంతార వేషధారణతో సిద్దిపేట





ప్రజలను అలరించారు. ప్రత్యేకమైన లైటింగ్‌తో వినాయక నవరాత్రి ఉత్సవాలను దేదీప్యమానంగా నిర్వహించారు. గల్లీగల్లీలో యూత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను డిజే చప్పుళ్లతో, కళాకారుల బృందంతో, బాణాసంచా పేలుళ్లతో గంగమ్మ ఒడికి



తీసుకువెళ్లారు.











# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఆయిల్‌పామ్ సాగు దోహదం

### నాలుగేళ్ల నుండి 30 ఏళ్ల వరకు ప్రతినెలా దిగుబడి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పార్థ సారథి

ములుగు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ః రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, రైతులు ఆర్థికంగా బలపడడానికి ఆయిల్‌పామ్ పంట సాగు ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పార్థసారధి పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు కొండా లక్ష్మన్ హార్టికల్చర్ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ నీరజ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఆయిల్ ఫామ్ పంట సాగు సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర హార్టికల్చర్ కమీషనర్ హన్మంతరావుతో కలిసి ప్రసంగించారు. రైతుల ఆర్థికాభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై దృష్టి సారించిన సర్కార్ ఆయిల్ పామ్ సాగుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విరివిగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం తోపాటు ఏడాది పొడవునా భూగర్భ జలాలు అధికంగా లభిస్తూ ఆయిల్‌పామ్ తోటల పెంపకానికి అనుకూల వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ఆయిల్‌పామ్‌కు యేడాది పొడవునా నీరందించాలని, ఇందుకు రాష్ట్రంలో 30 లక్షల బోర్లుండి, వాటి కింద 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట సాగవుతుందని, వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట సాగును ప్రోత్సహిస్తూ రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. కాస్మొటిక్స్, లూబ్రికేట్స్,సబ్బులు, క్యాండిల్ల తయారీతోపాటు సుమారు 200 ఉత్పత్తుల్లో ఆయిల్‌పామ్ వినియోగిస్తున్నారన్నారు. ప్రభుత్వం




రైతులకు అధిక లాభాలు అందించే ఆయిల్‌పామ్ తోటల పెంపకానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి మొక్కలను ఉచితంగా సమకూర్చి 80 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పండిన పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుతో రాష్ట్రంలో నెలకొల్పుతున్న 14 ఫ్యాక్టరీలకు తరలించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరగుతుందన్నారు. ఆయిల్‌పామ్ నాటిన 4 ఏళ్ల నుండి 30 ఏళ్ల వరకు ప్రతి నెల దిగుబడి వస్తుందని, దీంతో రైతు ఆర్థికంగా బలపడవచ్చన్నారు. ఆయిల్‌పామ్ తోట చుట్టూ శ్రీగంధం మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని సూచించారు. తాను గతంలో కొండా లక్ష్మణ్ ఉద్యానవన యూనివర్సిటీకి విసిగా పని చేశానని, నేడు ఈ కార్యక్రమానికి హాజరవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ఉద్యానవన కమీషనర్ హన్మంతరావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోటల సాగుతో సీఎం కేసీఆర్‌కలలు సాకారం అవుతుండగా, సాంప్రదాయ పంటలకు అలవాటు పడ్డ రైతులను ఆయిల్ పామ్ తోటల పెంపకం వైపు మళ్లించాలని కోరారు. అశ్వారావుపేటలో ఆయిల్‌పామ్ సీడ్స్ గార్డెన్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌లో రాష్ట్ర హార్టికల్చర్ అడ్వైజర్ శ్రీనివాస్, గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్ పాల్గొన్నారు.

